
పోలీస్ సిబ్బందికి సన్మానాలు 3






సోమవారం | 16 | జూన్ | 2025 పేజీలు 6




# ఆశావహుల్లో ఆశలు

## నెలాఖరులోగా స్థానిక ఎన్నికల షెడ్యూల్

4

- తొలుత ఎంపీటీసీ,జెడ్పీటీసీ, తర్వాత సర్పంచ్, మున్సిపల్
- మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన
- వేడెక్కనున్న స్థానిక రాజకీయం
- జిల్లాలో 526 గ్రామ పంచాయతీలు
- ఓటరు జాబితాను సిద్ధం చేసుకున్న అధికారులు...!

# సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

## హుండీ చోరీ సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై బొజ్జ మహేష్



ఎల్లారెడ్డి జూన్– 15 (ప్రజా జ్యోతి) ఆలయాల ఆవరణలో చోరీలు జరగకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాలు అరికట్టే అవకాశం ఉందని ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై తాండ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై బొజ్జ మహేష్ మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు వల్ల భద్రత ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. ప్రతి ఆలయానికి సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏదైనా సంఘటనలు జరిగితే నిరాశలను తేలికగా గుర్తుపట్టవచ్చన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి యజమాని భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు దాతలు సహకరించాలని సూచించారు.చోరీ సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై ఎల్లారెడ్డి మండలం లోని హాజీపూర్ తాండలోని జగదాంబ మాత, సేవాలాల్ ఆలయంలో శనివారం అర్ధరాత్రి జరిగిన హుండీ చోరీ సంఘటన స్థలాన్ని ఎస్సై బొజ్జ మహేష్ పరిశీలించారు. సంఘటన స్థలానికి చేరుకున్నా క్లూస్ టీం ఆధారాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం హాజీపూర్ తాండలో ఉన్న కిరాణం షాపులలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పూటేజీలను పరిశీలించారు. సీసీ పూటేజీ ఆధారంగా దొంగను పట్టుకుంటామని ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

# ఎంఎఎస్ఎస్ బీసీల చైతన్యమే మన ఆలోచన

## పిప్పరి లింబాద్రి, పొట్టి గారి విజయ్



రామారెడ్డి జూన్ 15 (ప్రజాజ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో ఆదివారం మన ఆలోచన సాధన సమితి ఎంఎఎస్ఎస్ బీసీల చైతన్యమే మన ఆలోచన అనే ఉద్దేశంతో బస్టాండ్ ప్రాంగణంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. తదుపరి బీసీల చైతన్యమే ఇంటింట ప్రతి ఊరిలో ప్రతిబిసి గుండెలో బిసి భావజాల వ్యాప్తి లక్ష్యంగా ఎంఏఎస్ఎస్ బీసీల ఐక్యత కొరకు ఆహ్వానించడం జరిగిందని, బీసీల పిల్లల భవిష్యత్ కోసం అదేవిధంగా బీసీ సంస్థలకు మన వంతు వాటాగా దక్కించుకునే సదుద్దేశంతో బీసీలంతా ఏకం కావాలని జెండా ఆవిష్కరించారు. పిప్పరి లింబాద్రి మాట్లాడుతూ...!భారతీయ సమాజంలో కులం ఒక సత్యం లాగా భారతదేశం ఆచారాలు సాంప్రదాయాలు ఉత్పత్తి వృత్తి సేవలు మొదలైన వాటితో కులం గుర్తింపు పొందింది. వందల సంవత్సరాల సామాజిక చరిత్రలో అనేక మార్పుల తర్వాత కూడా కులం పునాదులు నేటికీ చెక్కుచెదరలేదు ఈ క్రమంలో ఆధిపత్య కులాలు సేవా కులాలను అలగదుకుతూముందుకు సాగుతున్నాయి. ఫలితంగా వృత్తి కులాల వారు అన్ని రంగాలలో వెనుకబడుతున్నారు. అని దుయ్యబట్టారు. పోట్టగారి విజయ్ మాట్లాడుతూ..!జాతీయ ఉద్యమ కాలం నుంచి వెనుకబడిన కులాల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నడిచాయి అందులో అతి ముఖ్యమైనది మహాత్మా జ్యోతిబాపూలే, సత్యశోధకు ఉద్యమం తమిళనాడు కేరళ రాష్ట్రాలలో వచ్చిన అనేక బీసీ ఉద్యమాలు బీసీల సాధికారత కోసం వచ్చినవే అని, భారత రాజ్యాంగం పౌరుల కు ప్రసాదించిన సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం వ్యక్తి గౌరవం మరియు అవకాశాలలోనూ సమానత్వంలోనూ అందించేందుకు 75 వసంతాల తర్వాత కూడా నేటికీ మన ప్రభుత్వాలు పురిటి నొప్పులు పడుతున్నాయి. భారత రాజ్యాంగం లోని 340 ఆర్టికల్ ద్వారా 1953 జనవరిలో భారత రాష్ట్రపతి మొదట వెనుకబడిన తరగతుల కమిషన్ నియమించారు 1961 జనాభా లెక్కలు సేకరించినప్పుడు కుల ప్రాతిపదికన జనాభా లెక్కలు ఆధారంగా విద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు ఇవ్వాలని సూచించింది. తెలంగాణలో కొండ లక్ష్మణ్ బాపూజీ, గౌతు లచ్చన్న, బొజ్జం నరసింహులు,తదితరుల కృషి 1996 లో కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రభుత్వం బీసీలకు 20 శాతం ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించింది. ఆత్మన్యూనతా భావంతో వదిలి సామరస్య వాతావరణం లో శాంతియుతంగా మన హక్కులు సాధించేందుకు చైతన్య వంతమైన సమిష్టిగా రాజ్యాధికార దిశవైపు అడుగులు వేసే ప్రయత్నంలో భాగంగా మన ఆలోచన సాధన సమితి బీసీలంతా ఏకం కావాలని నిర్ణయించుకుంది. అని అన్నారు. తదుపరి జెండా ఆవిష్కరణ తర్వాత పలువురు ఐక్యత గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిప్పరి లింబాద్రి, శ్రీనివాస్, బాలు, సత్యనారాయణ, అనిల్, విజయ్, లక్ష్మి నారాయణ, ఎన్. శ్రీను, పాండు తదితరులు బిసి ఐక్యత కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 15.కామారెడ్డి నియోజకవర్గం లోని పలు మండలాల్లో ఆలయాలు పూజలు నిర్వహించి, కమ్యూనిటీ హాల్ ను ఆదివారం ప్రారంభించారు. పొందుర్తిలో గౌడ సంఘం ఆహ్వానం మేరకు రేణుక ఎల్లమ్మ ఆలయం, అదే గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆహ్వానం మేరకు ఆలయంలో పూజలు నిర్వహించి ముదిరాజ్ కళ్యాణ మండపాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. పొందుర్తి హనుమాన్ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని, రాజంపేట మండలం తలమడ్ల గ్రామ రజక సంఘం ఆహ్వానం మేరకు మడివేలు మాచయ్య స్వామి, కళ్యాణ మహోత్సవం సందర్భంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు భక్తులు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



## లాడ్జిని ప్రారంభించిన కాసుల బాల్ రాజు !

బాన్సువాడ జూన్ 15( ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ పట్టణ కేంద్రంలో కే.టీ.లాడ్జింగ్,బోర్డింగ్,బాంకెట్ హాల్ ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసులబాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబాన్సువాడమునిసిపాలిటీగారూపొందినతర్వాత బాన్సువాడ శరవేగంతో అభివృద్ధి చెందుతుందిఅన్నారు. ఈ క్రమంలో ,పట్టణంలో ప్రజలకు కావలిసిన అవసరాలను గుర్తించి ,వ్యాపారస్తులకు,పర్యాటకులకు అనుగుణంగా,వారికి కావల్సిన సౌకర్యాల కల్పనకు, ప్రజల సౌకర్యార్థం మరో లాడ్జింగ్ అందుబాటులోకివచ్చిందన్నారు.దామరంచ గ్రామానికి చెందిన ఖాజామియ్యా ( బాంబే వాలా) కే.టీ.లాడ్జింగ్ ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అథర్ పఠాన్, లాయర్ , దామరాంచ మాజీ సర్పంచ్ బీర్కూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయిని శంకర్, బీర్కూర్ మాజీ ఏం పీ పీ విజయ్ ప్రకాష్,కాంగ్రెస్ నాయకులు లాడేగాం గంగాధర్, నాగుల్ గామ శ్రీను, దామరంచ సహకారసంఘంఅధ్యక్షులు,నిజామాబాద్ డీ సీసీబీడైరెక్టర్ కమలాకర్ రెడ్డి, నబీ సాబ్ , దూదు భాయ్,రబ్బానీ, సామాజిక ఆశయ సాధన సేవా సంఘం వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు సందుల గంగారం తదితరులు పాల్గొన్నారు.




## బీరప్ప ఆలయ ఉత్సవాలకు హాజరైన కామారెడ్డి ఎమ్మెల్యే

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 15.కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ బీరప్ప ఆలయంకు కురుమ సంఘం ఆహ్వానం మేరకు ఆదివారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి హాజరైనారు. గ్రామంలో బీరప్ప ఆలయ అభివృద్ధికి కృషిచేసిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఆహ్వానం మేరకు ఆలయంలో పూజలు నిర్వహించారు. కురుమ సంఘం వారు ఎమ్మెల్యేను శాలువా తో ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులతో పాటు, ఉగ్రవాయి కురుమ సంఘం సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ కగార్ ఆపాలి

కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి జూన్ 15కేంద్రం కగార్ ఆపరేషన్ ఆపాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. ఎస్ డి. వలి ఉల్లా ఖాద్రి కోరారు. ఆదివారం ఆయన కామారెడ్డిలో మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పది సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలని ఇప్పటికీ భర్తీ చేయలేని పరిస్థితి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను తీర్చి, సర్కార్ విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు.



## మానవతా ఉద్యమం

### జూలై 7 న అన్ని గ్రామాల్లో జెండా ఆవిర్భావం

రామారెడ్డి జూన్ 15(ప్రజా జ్యోతి)కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగమాదిగ ల ఉద్యమం మానవతా ఉద్యమం గా మారిందని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ముప్పై ఏళ్ల క్రితం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం అనేక త్యాగాలతో,వరుస విజయాలతో , అంతిమంగా వర్గీకరణ విజయం తో అన్ని వర్గాల ప్రజల కోసం మానవత్వ ఉద్యమం గా మారిందని గుర్తు చేస్తు ముప్పై సంవత్సరాల అనంతరం ఈ జూలై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజల సమక్షంలో జరిపే విధంగా, గ్రామాలు డప్పులతో దద్దరిల్లే విధంగాఎమ్మార్పీఎస్, మరియు అనుబంధ విభాగాలు ఇప్పటి నుండే కృషి చేయాలని పిలుపునిస్తున్నాం.కామారెడ్డి జిల్లా రామారెడ్డి, ఉప్పల్ వాయి,కన్నా పూర్, గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ సమావేశాలు నిర్వహించడం జరిగింది.అలాగే నూతన కమిటీలను పునః నిర్మించుకోవాలని గుర్తు చేస్తు ఈకార్యక్రమంలో కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా  సీనియర్ నాయకులు కొత్తోల్ల యాదగిరి మాదిగ,మండల అధ్యక్షులు రాజనర్సుమాదిగ, ఉపాధ్యక్షులు కాస్తూరి శైలేష్ మాదిగ, మహిళా నాయకురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.కన్నాపూర్ లో నూతన గ్రామ కమిటీల నియామకం జరిగింది.అధ్యక్షులు గా దేమె రాజలింగం, ఉపాధ్యక్షులు రవి, యూత్ అధ్యక్షుడు గా శాగ సంజీవ్ ఉపాధ్యక్షులు దేమ రమేష్ సభ్యులు గా కర్రోల్ల చిన్న రాజయ్య డప్పు స్వామి, భూమయ్య,రాజనర్సు మార్కు పెద్ద బాలరాజు,శాగ నరెష్, రాములు రాజేష్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది.





## పోలీస్ సిబ్బందికి సన్మానాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి (జూన్ 15)కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో పని చేసి, సాధారణ బదిలీలలో భాగముగా వేర్వేరు పోలీస్ స్టేషన్ లకు బదిలపై వెళ్తున్న కానిస్టేబుల్ లకు గంగాప్రసాద్, కళ్యాణి, శివ కుమార్, హోమ్ గార్డ్ వెంకట రాజు లను పోలీస్ స్టేషన్ లో ఘనముగా సన్మానించి, వారు పోలీస్ స్టేషన్ కి, ప్రజలకు చేసిన సేవలను కొనియాడి, వీడ్కోలు పలకడం జరిగింది.ఈ కార్యక్రమములో ఆయా స్టేషన్ల ఎస్సైలు లు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ట్రాన్స్ఫర్లు సర్వసాధారణం విధి నిర్వహణలో యధావిధిగా మన పనులను మనం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

# స్నేహమంటే ఇదేరా..



నాగిరెడ్డిపేట్,జూన్15(ప్రజాజ్యోతి);హాయ్ రా..ఎలా ఉన్నావ్..ఏం చేస్తున్నావ్..నిన్ను చూసి చాలా కాలం అయిందిరా..ఎంత మంది పిల్లలు..నాడు తరగతిలో వీడు అలా చేసాడు..ఇలా చేసాడు అంటూ 24 ఏండ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.గత మధుర స్మృతులను జ్ఞాప్తికి తెచ్చుకొని బాల్యమిత్రులు ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకొని ఆనందంగా గడిపారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పేట్ లోని 2000-01 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 24 సంవత్సరాల  కాలం అనంతరం బాల్యమిత్రులు కలిసి చదువుకున్న పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మరిచి పోలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో అప్పటి విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఫ్రెండ్స్ హెల్పింగ్ హాండ్స్ ... నోట్ బుక్స్ పంపిణీ

కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి జూన్ 15 ఈ కార్యక్రమం లో ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ మెంబర్స్  మాట్లాడుతూ పాఠశాల చాలా బాగా అభివృద్ధి అయింది. ప్రస్తుతం బుక్స్ పంపిణి చేసాం. భవిషత్తులో కూడా స్కూల్ అభివృద్ధి లో మా వంతు సహాయ సహకారాలు అందిస్తాం అని చెప్పారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కలిసి టీం

## బోనామెత్తిన కొక్కొండ

ఎల్లారెడ్డి జూన్ - 15(ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డి మండలంలోని కొక్కొండ గ్రామంలో ఆదివారం పెద్దమ్మ, నల్ల పోచమ్మకు ఘనంగా  బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలు ధరించిన మహిళలు తమ తమ ఇళ్ల నుండి  బోనంను నెత్తిమీద ఎత్తుకొని భాజా భజంత్రీల చప్పుళ్ల మధ్య, డీజే పాటలు, యువకులు నృత్యాల మధ్య అమ్మవార్ల ఆలయాల వరకు ఊరేగింపుగా వెళ్లారు. బోనాలు ఎత్తుకొని అమ్మవార్ల ఆలయాల చుట్టూ ఐదు ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శివసత్తుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రవచనాలు

**కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ముఖ్య అతిథులుగా మాన్ ప్రనవానంద దాస్.**

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 15:కామారెడ్డి పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ముఖ్య అతిథులుగా మాన్ ప్రనవానంద దాస్ ను ఘనంగా కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం స్వాగతం పలికారు.ధర్మశాల నుండి మంగళ హారతులతో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం కు భారీ ఎత్తున మహిళలు,కృష్ణ ప్రభూతి,పట్టణ ఆర్య వైశ్య సంఘం సభ్యులు భక్తులు పాల్గొని మాన్ ప్రనవానంద దాస్ కు ఘనంగా సన్మానించిన కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్,ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ మాట్లాడుతూ భజన్,కీర్తన్ మన గుడి మనధర్మం మన బాధ్యతపై ప్రవచనం,హారతి,అన్నప్రసాద్ వితరణ,ధర్మశాల నుండి బైక్ ర్యాలీ పాదయాత్ర భక్తులు 4000 వేల మంది పాల్గొన్నారని అన్నారు.

# ఆశావహుల్లో ఆశలు

*** మంత్రివర్యులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటనతో ఆశవాహుల్లో చిగురిస్తున్న ఆశలు**

*** జిల్లాలో 526 గ్రామ పంచాయతీలు**

*** అనుకున్న ప్రకారం ఎన్నికలు జరిగేనా..?**

*** ఓటరు జాబితాను సిద్ధం చేసుకున్న అధికారులు...!**

ఎల్లారెడ్డి జూన్ 15 (ప్రజా జ్యోతి ) కామారెడ్డి జిల్లాలోని 526 గ్రామ పంచాయతీలలో ఎన్నికల సందడి మొదలైంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొద్దిపాటి లీకులు ఇస్తూ ప్రకటన చేయడంతో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి ప్రారంభమైంది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు ఆశవహున్ని ఉరిస్తున్నాయి. ఎప్పటికప్పుడు వివిధ కారణాలతో స్థానిక సంస్థలు ఎన్నికలు పడుతూ వస్తున్నాయి. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ నెలఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్లు కొన్ని కార్యక్రమాలలో చెప్పడంతో. రాష్ట్రవ్యాప్తంగా ఆశావుహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగే లోపలనే అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూలై మాసంలో స్థానిక సంస్థలు జరిగే అవకాశం ఉన్నట్లు రాజకీయ పరిసరకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు వివిధ కరోనాలతో వాయిదా పడుతూ వస్తున్నాయి. 2023 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండో నెల 24 సంవత్సరంలో మొదటి భాగంలోని అన్ని స్థానిక సంస్థల కాలపరిమితి ముగిసిపోయింది. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ వివిధ కారణాలతో వాయిదా పడుతూ వస్తున్నాయి. కామారెడ్డి జిల్లాలోని 25 మండలాలలో 526 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ప్రభుత్వం ముందస్తుగా గ్రామపంచాయతీ ఎంపిటిసి లకు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. మొత్తం 3 విడతలుగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ దాఫా పంచాయతీ ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పేపర్ ద్వారానే ఎన్నికలు జరుగునున్నాయి. గత ప్రభుత్వం పంచాయతీ రిజర్వేషన్లను ఐదేళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచుతూ చట్టం తీసుకొచ్చింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మేరకు నిర్వహిస్తున్న లేక రిజర్వేషన్లను మారుస్తుందా అనేది ఇంకా సంద్దిగంగా ఉంది.



# అపూర్వ కలయిక

ఎల్లారెడ్డి జూన్- 15 (ప్రజా జ్యోతి)ఎల్లారెడ్డి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 1983-84 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1983-84విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పదో తరగతి వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పదో తరగతి విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. పదో తరగతి స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# కొడుకుని చంపిన కేసులో తండ్రి అరెస్ట్

**రిమాండ్ కు తరలించిన పోలీసులు**




నాగిరెడ్డిపేట్,జూన్ 15(ప్రజాజ్యోతి):కన్న కొడుకును ముక్కు మూసి చంపిన కసాయి తండ్రిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ తెలిపారు.ఆదివారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ లింగంపేట్ మండలం పోల్కంపేట గ్రామనికి చెందిన నర్వ అనిల్ పోచారం గ్రామానికి చెందిన అక్షితతో గత ఐదేండ్ల క్రితం వివాహం జరిగిందని,వీరికి ఇద్దరు సంతానం కలదని 10 వ తేదీన మెదక్ జిల్లాలోని శాలిపేట్ గ్రామంలో తన చెల్లెలు నిర్వహించిన బోనాల పండుగ సందర్భంగా అక్కడికి వెళ్లారు.అక్కడ గొడవ జరగడంతో భార్య భర్తలు స్వగ్రామానికి వెళ్లిపోయారు.దింతో భార్య భర్తల గొడవ కారణంగా గురువారం భార్యను పోచారం గ్రామంలో వదిలివేసి తన కుమారుడిని బైక్ పై తింపుతానని చెప్పి తీసుకెళ్లిన అనిల్ పోచారం గ్రామ శివారులోని పల్లె పకృతి వనం దగ్గర తన కుమారుడైన శశాంక్ ను ముక్కు,నోరు మూసి ఊపిరి ఆడకుండా చేసి హత్యచేసి ఎప్పటిలాగే ఇంట్లోదించి పారిపోయాడని భార్య అక్షిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా పక్కా సమాచారం మేరకు ఆదివారం నిందితుడిని మెదక్ జిల్లా బూర్గుపల్లి గెట్ వద్ద పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు సీఐ రవీందర్ నాయక్ తెలిపారు.నిందితుడి బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లారెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నేడు రైతులకు వీడియో కాన్ఫరెన్స్



★ మండల వ్యవసాయ అధికారిని భాను శ్రీ

రామారెడ్డి జూన్ 15 (ప్రజా జ్యోతి)తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రామారెడ్డి క్లస్టర్ రైతులకు రైతు నేస్తం కార్యక్రమం క్రింద వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ను మంజూరు చేయడం జరిగింది. రైతులకు నేరుగా వ్యవసాయానికి సంబందించిన సలహాలు సూచనలు ఇవ్వడానికి, ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించి వారి యొక్క సందేహాలు నివృత్తి చేసుకోవడానికి రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేశారు.ఈ కార్యక్రమం నేడు 16వ తేదీన సోమవారం మధ్యాహ్నం 3.00గంటలకు లాంచనంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం రాజేంద్రనగర్ హైదరాబాద్ నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రారంభోత్సవము చేస్తారు.ఇందులో భాగంగా రామారెడ్డి , అన్నారం మరియు పోసానిపేట్ రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కల్పించడం జరిగింది. తదుపరి ప్రతీ మంగళవారం ఉదయం 10.00గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు రైతు నేస్తం అనే కార్యక్రమం ఉంటుంది. ఇందులో ప్రతీ వారం రైతులకు శాస్త్రవేత్తలతో లైవ్ ప్రోగ్రామ్ ఉంటుంది. ఈ అద్భుతమైన సదావకాశాన్ని రైతులు ప్రతీవారం హాజరై పాలుపంచుకోవాలని కోరుకొంటున్నాము అన్నారు.నేడు సోమవారం రోజు మధ్యాహ్నం రామారెడ్డి క్లస్టర్ రామారెడ్డి, గిద్ద, రాధాయుపల్లి, ఇసన్నపల్లి, గొల్లపల్లి గ్రామ రైతులతో పాటు మండలములోని తాజామాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, అభ్యుదయ రైతులు మరియు రైతు సోదర సోదరీమణులు అందరూ ఇట్టి ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం హాజరు కావాలని కోరడం జరిగింది అందరూ సహకరించి ఇట్టి కార్యక్రమం జయప్రదం చేయాలని మా మనవి చేయడమైనదని వ్యవసాయ విస్తరణ అధికారి నిఏవో, ఏఈఓ రాకేష్ ,రామారెడ్డి క్లస్టర్ తెలపడం జరిగింది.



# రుణాలు మంజూరు చేయాలి...!

ఏజెన్సీలోని పేద గిరిజన రైతులకు సకాలంలో బ్యాంకు రుణాలు అందక పోవడంతోనే వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరగడం తప్పా గత్యంతరం లేదు. దీంతో దళారుల ప్రవేశం కూడా కాకతాళీయంగా మారింది. దీనికి తోడు అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై అధికారుల నియంత్రణ చర్యలు లేవు. సాంప్రదాయక అటవీ హక్కుల చట్టం - 2005 ప్రకారం తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం గిరి జనులకు అటవీ హక్కు పత్రాల పంపిణీ చేసింది. ఆదివాసీ ప్రాంతాల్లో వారసత్వంగా సాగుచేసు కుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు అందడం లేదు. ఇచ్చిన పత్రాలకు రుణాలు ఇవ్వడం లేదు. మిషన్ కాకతీయ వల్ల సాగు విస్తీర్ణం 51 శాతం పెరిగింది. పెట్టుబడి సాయంగా ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు సాయం వల్ల కొంత మేలు జరుగుతోంది. అకాల వైప రీత్యాల వల్ల జరిగే పంట నష్టాన్ని అరికట్టేందుకు రైతులకు తగిన నష్ట పరిహారం, రుణమాఫీ అమలు చేయాలి. త్వరలో రైతులందరికీ పెట్టుబడిగా ఇవ్వబోయే ముందస్తు సాయం, రుణాలు సకాలంలో అందించి ఏజెన్సీ ప్రాంత అన్నదా తలను ఆదుకోవాలి. ప్రభుత్వం శూన్య ఆధారిత వడ్డీతో రుణాలు అమలు చేస్తే ఏజెన్సీ రైతులకు మేలు జరుగుతుంది. అలాగే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తున్న వడ్డీ వ్యాపారస్తులను కఠినంగా శిక్షించాలి.

# అప్పుల ఊబిలో రైతన్నలు

గుమ్మడి లక్ష్మీనారాయణ,
సామాజిక రచయిత

**రామారెడ్డి జూన్ 15 (ప్రజా జ్యోతి)**

ఆరుగాలం కష్టించిన రైతులు,ప్రత్యేకించి సన్న, చిన్నకారు రైతులకు పండించిన పంటకు గిట్టుబాట ధర లేకపోగా సరైన ఆదరణ లభించడం లేదనేది సుస్పష్టమైన విషయం. పంటకోసం తెచ్చిన అప్పు కిచ్చేందుకు రైతులు నరకయాతన పడుతున్నారు. వడ్డీకి వడ్డీ వసూలు చేసుకుంటూ దళారులు మోసానికి పాల్పడుతుండటంతో అన్నదాతల కుటుంబాలు చిన్నాభిన్న మవుతున్నాయి. ఏడాదికి ఒకే పంట పండించే ఏజెన్సీ ప్రాంతాలలో అప్పు చేయని చిన్న, సన్నకారు రైతు కుటుంబమే కన్పించదు. పంట పండితేనే వారి అప్పు తీరేది. ఇక వరుణుడు కరుణించకపోతే దిగుబడి అనుమానమే. దీంతో ఆదివాసీ రైతులు దళారుల వలలో చిక్కుకొని మోసపోతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. వారు నిత్యకూలీలుగా మారడం సర్వసాధారణం అయిపో యింది. ప్రభుత్వపరంగా బ్యాంకులిచ్చే రుణాలు రైతులకు భరోసా కల్పించడం లేదు. వానాకాలం (ఖరీఫ్ పంటకు) షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షపాతం సగటుగా ఉంటున్న ప్పటికీ, పెద్ద చెరువులు, లిఫ్ట్ ఇరిగేషన్, బోర్లు, బావులు లేక, కరెంటు కనికరించక ఏడాదికి ఒకే పంటతో సరిపుచ్చుకుం టున్నారు. అనేక ఏజెన్సీ ప్రాంతాల్లో యాసంగి అనే కన్పించదు. మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో కాక తీయులు నిర్మించిన మాకాల సరస్సు, బయ్యారం పెద్ద చెరువు ఉన్నాయి. ఏజెన్సీ అడవుల నుండి పాకాలలో చేరే వాన నీరు ఆయకట్టు కింద 28,512 ఎకరాల సాగుకు, అదీ గిరిజనేతర రైతులకే తోడ్పడుతుంది. తప్ప ఒక్క ఆదివాసీ రైతుకు ఉపయోగపడటం లేదు.

### వడ్డీ వ్యాపారుల ఆగడాలు...!

ఏటా ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వడ్డీ వ్యాపారులు ఇతర రాష్ట్రాల నుండి ఏజెన్సీ ఏరియాకి వస్తుంటారు. స్థానిక వ్యాపా రులతో పాటు వీరు కూడా విత్తనాలు, పెట్టుబడి ఇస్తామంటూ మాయమాటలు చెబుతారు. బ్యాంకు రుణం దొరకని రైతులు తప్పనిసరి పరిస్థితిలో వీరి నుండి విత్తనాలు, ఎరువులు, అప్పు తీసుకుంటారు. పంట చేతికొచ్చే వరకు అంతా వడ్డీ వ్యాపారి కనుసన్నలలోనే సాగు పనులు నడుస్తాయి. వ్యాపారులు 10 నుంచి 15 శాతం వడ్డీ వసూలు చేస్తారు. అమ్మకాలు సైతం వారి చేతులలో ఉండాల్సిందే. దళారులను వెంట పెట్టుకొని కొందరు తక్కువ ధరకే రైతుల పంటను కల్లాల వద్దే కాంటాలు పెట్టి కొనుగోలు చేయించి తమ పైకం తీసుకుంటారు. ఒకవేళ అప్పు చెల్లించే స్తోమత లేని రైతులు నుంచి వారి కాడెడ్లను సైతం కబేళాలకు తరలిం చడం, వాహనాలను, వస్తువులను స్వాధీనపర్చుకోవడం ఆన వాయితీగా మారింది. రైతులు తమవద్ద రుణాలు తీసుకోవా లనే షరతు విధించి, సుమారు 20 శాతం పంట డబ్బులను బయానా (అడ్వాన్స్) గా పొందడమే గాక, వాటికి వడ్డీ చెల్లించకపోవడం కొసమెరుపు మోసం. ఇలా తిండి గింజల కోసం ఆరుగాలం కష్టించే రైతులు ప్రత్యామ్నాయంగా పత్తి తదితర వాణిజ్య పంటలు పండించినా వారి ఆశలు నెరవేర కపోగా ఆత్మహత్యలే శరణ్యమవుతున్నాయి. రాష్ట్రంలోని ఆది లాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ ప్రాంతాల ఆదివాసీ రైతులకు చాలామందికి అటవీ హక్కు పత్రాలు ఇవ్వక పోవడంతో బ్యాంకు రుణాలు అందటంలేదు. 2016లో గిట్టుబాటు ధర లభించని ఒక కుటుంబం (ఆది లాబాద్ జిల్లా ఇచ్చోడలోని కుంటగూడ గ్రామం) వడ్డీ వ్యాపారికి రూ.60 వేల విలువైన ఎడ్లను అమ్మివేసి, తమ పిల్లలను చదువు మాన్పించి, కూలి పనులకు కుదిరింది. వడ్డీ వ్యాపారులకు భయపడి కొందరు రాత్రివేళ ఇళ్ళు చేరడం, లేదా గూడేలు వదిలి పోవడం జరుగుతోంది. ఇక రోజువారీ గిరిగిరి వ్యాపారం వర్ణించలేనిది. కొందరు వడ్డీవ్యాపారులు గిరిజనులను నమ్మించి 5 నుంచి 10 శాతం వడ్డీతో అప్పులిచ్చి నెలనెలా బెదిరించి వసూలు చేస్తున్నారు. రుణదా రుని నిరూపణ కోసం బ్యాంకు చెక్కులు, ఏ టి ఏం కార్డులు తీసుకొని దగ్గర పెట్టుకుంటున్నారు. ఉద్యోగస్తులైనప్పటికీ వడ్డీ ఆలస్యమైతే చక్రవడ్డీ లెక్కగడుతున్నారు. నెల మొదటి తేదీన రుణదారునికి జీతం లెక్కపెట్టి ఇస్తూ ఏ టి ఎం మాత్రం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు.

### అమలు కాని 1960 చట్టం...!

గిరిజనుల అమాయకత్వాన్ని, నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకొని, వడ్డీ వ్యాపారస్థులు చేస్తున్న మోసాలు అరికట్టేం దుకు ప్రభుత్వం ఏజెన్సీలో వడ్డీ వ్యాపార నిబంధన చట్టం – 1960ను రూపొందించింది. దీని ప్రకారం నాము, సిరి నాము (నాము అంటే బస్తాకు రెండు బస్తాలు, సిరినాము అంటే బస్తాకు బస్తున్నర) పేరుతో పంటల మీద వడ్డీకి అప్పులు, బంగారు ఆభరణాలు, వస్తువులు తదితర తాకట్టు పెట్టుకుని అప్పులు ఇవ్వడం నిషేధించబడింది. ఈ చట్టం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 5,948 షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతా లన్నింటికీ వర్తిస్తుంది. లైసెన్సు పొందకుండా రుణాలు ఇవ్వరాదు. అనుమతి లేకఉండా వ్యాపారం చేస్తే ఏడాది జైలు శిక్ష లేదా రూ.1000 వరకు జరిమానా లేదా రెండూ విధిస్తారు. రుణ గ్రహీతల నుండి వడ్డీ వసూలు చేసే సమయంలో వారిని నిర్బంధాన్ని గురిచేసినా, బెదిరించినా లేదా ఆస్తులకు ఆటంకం కలిగించినా శిక్ష, జరిమానా లేదా రెండూ ఉంటాయి. నిబంధనలకు ఇచ్చిన వారు కోర్టుకు వెళ్లి తిరిగి వసూలు చేసుకునేందుకు వీలుండదు. లైసెన్స్ పొంది రుణాలు ఇచ్చేవారు ఖచ్చితంగా రాతపూర్వక ఒప్పందం చేసుకోవాలి సాక్షుల సంతకాలు ఉండాలి. మొదటి సాక్షిగా సర్పంచ్ సంతకం తప్పనిసరి. లేకవాస కేసును కోర్టులు విచారణకు స్వీకరించవు. వ్యాపారులు రుణ వివరాలతో కూడిన రిజిస్టరు నిర్వహించాలి. కానీ, ఇవేవీ సక్రమంగా అమలు కావటం లేదు.





# అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



బాల్కొండ ఆర్ సి జూన్ 15 ప్రజాజ్యోతి22 ఏళ్ల తర్వాత ఘనమైన వసంతోత్సవం నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో పల్లికొండ గ్రామంలో-ఘనంగా (2002-2003) పదోవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (2002-2003)పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం చదువుకున్న పాఠశాలలో వేదిక చేసుకొని 22 ఏళ్ల తర్వాత కుటుంబ సభ్యుల తోసహా ఆత్మీయంగా కలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తదనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు విద్యను బోధించిన ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు,ఉపాధ్యాయులు రాజేందర్, బాలరాజ్, ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభాకర్, శంకర్, సదానందం, గట్టు ఈశ్వర్, కృష్ణ, శ్రీనివాస్, శేఖర్, గంగాధర్ పీఈటి లకు ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు మాట్లాడుతూ. 22 సంవత్సరాలు తర్వాత కూడా మమ్మల్ని మర్చిపోకుండా గుర్తుంచు కోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సమాజంలో ఎప్పటికీ విద్యను బోధించిన ఉపాధ్యాయులను మరవకుండా ఇలాగే గుర్తుంచుకోవాలని అన్నారు.

గురు శిష్య బంధం కుటుంబ బంధం కన్నా మహెన్నమైనది అన్నారు. విద్యార్థులు ప్రణాళికతో ముందుకు సాగి సాహిత్య, సాంస్కృతిక, సాంఘిక, రాజకీయ,గల్ఫ్ దేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తూ,వ్యాపారం, సామాజిక సేవ,సకల రంగాలలో సేవ చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగులుగా రాణించి, కష్టాల్లో ఆపద్బాం ధవులుగా నిలవాలని కాంక్షించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలిసి బాల సంస్కృతి లో గుర్తు చేసుకున్నారు. సాయంత్రం వరకు కలిసిమెలిసి డ్యాన్స్ చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సయ్యద్ అజారుద్దీన్, దేవన్ పల్లి సుమన్,గోలి శ్రీకాంత్, సదా,ప్రతాప్, కేటీష్ణ,సురేష్, శివనంద్, నరేష్, గంగ ప్రసాద్, సంతోష్,రాజేశ్వర్, ప్రమోద్, గణేష్ జనార్దన్,గంగ ప్రసాద్, రజిత, స్వప్న సునీత, గంగజామున, గంగ శారదా, విద్యార్థినిలు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

# భీమన్న కు బోనాలు

**కమ్మర్ పల్లి జూన్ 15, (ప్రజా జ్యోతి)**

**కమ్మర్ పల్లి మండల కేంద్రం లో ఆదివారం రోజున ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భీమన్న దేవుడికి బోనాలు తీశారు భీమన్న గుడి నిర్మాణం ఏడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బోనాలు తీసినట్లు తెలిపారు. సంఘము అధ్యక్షులు ఇందూర్ రాజు, సుంకరి నరేష్, కలలి నాగార్జున, బండి గంగ సాయిలు, కలాలి భాను, కొత్వాల్ శివ, కుకునూరు నవీన్, కొత్తపల్లి అశోక్, సుంకర గంగాధర్, శ్యామ్, సైదులు నరసయ్య కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.**





## తాగిన మైకంలో వీరంగం

బాల్కొండ ఆర్ సి జూన్ 15 ప్రజాజ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో తేదీ 15.06.2025 నాడు ఫిర్యాది గుగులోత్ రాము S/o బీను R/o రూప్ల తాండ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా ఫిర్యాదు హైదరాబాద్ నందు ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు తేదీ 13.6.2025 నాడు శుక్రవారం పూజ ఉన్నందున రూప్ల తాండకు రాగా పిర్యాదు తండ్రి గుగులోత్ బీను మద్యం సేవించి అతనితో గొడవపడి అతని చెల్లెలు అమ్మను బూతు మాటలు తిట్టుతూ చేతులతో కొట్టినాడు. ఇట్టి విషయంలో తేదీ 14.6.2025 నాడు ఫిర్యాది 100 డైల్ చేయగా భీంగల్ పోలీస్ వెళ్లగా భిను పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాది రాము ఫిర్యాదు తీసుకోవద్దంటూ బెదిరిస్తూ స్టేషన్లో న్యూసెన్స్ చేసినాడు ఫిర్యాదిని అతని అమ్మ చెల్లెల్ని బయటకు పంపియండి వారిని చూసుకుంటా అంటూ గొడవ చేసినాడు. ఇట్టి విషయంలో భీంగల్ పోలీస్ గుగులోతు భిను ను కొట్టడం గానీ ఎలాంటి చర్యలు చేయలేరు. ఇట్టి విషయంలో గుగులోతు భిను భీంగల్ పోలీస్ వారిపై తప్పుడు ఆరోపణ చేస్తున్నాడు. అతని కొడుకు గుగులోతు రాము ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేయనైనది.